ఆల్ఫాబెట్ అనాలజీ

ఆల్ఫాబెట్ అనాలజీ ప్రశ్నలు వేగంగా చేయాలంటే ఇంగ్లిష్ ఆల్ఫాబెట్‌పై కింది అంశాల గురించి మంచి ప్రావీణ్యాన్ని సాధించాలి.

అవి

- A నుంచి Z వరకు; Z నుంచి A వరకు వేగంగా చదవగలగాలి.
- A నుంచి Z వరకు వాటి స్థాన విలువలు (Position numbers) (A–1, B–2, ... Y–25, Z–26) తెలిసుండాలి.
- Z నుంచి A వరకు వాటి తిరోగమన స్థాన విలువలు (Position numbers in reverse order) (Z–1, Y–2, ... B–25, A–26) తెలిసుండాలి.
- ఇంగ్లిష్‌లో అచ్చులు (Vowels) A, E, I, O, Uలు తెలిసుండాలి.
- A నుంచి Z వరకు వాటి తిరోగమన స్థాన అక్షరాలు (Reverse Position Letters) (అంటే Aకి Z, Bకి Y, ... Yకి B, Zకి A) తెలిసుండాలి.

A నుంచి Z వరకు స్థాన విలువలు

A B C D E F G H I
1 2 3 4 5 6 7 8 9
J K L M N O P Q R
10 11 12 13 14 15 16 17 18
S T U V W X Y Z
19 20 21 22 23 24 25 26

వీటిని ఇంకా సులభంగా గుర్తుంచుకోవాలంటే కింద ఇచ్చిన పదాన్ని, వాటి స్థాన విలువలను పరిశీలించండి.

A E J O T Y
1 5 10 15 20 25

ఈ పదాన్ని అక్షర దోషం లేకుండా గుర్తుంచుకుంటే వీటి స్థాన విలువలు సులభంగా గుర్తుంటాయి. తెలుగులో వచ్చిన ఒక పాత సినిమా బృందావన కాలనీ 7/G పేరు గుర్తుంచుకోవడం వల్ల G స్థాన విలువ '7' అని, క్రికెట్‌లో ఇటీవల కాలంలో ఫేమస్ అయిన ట్వంటీ-ట్వంటీ (T–20) మ్యాచ్ గుర్తుంచుకుంటే 'T' స్థాన విలువ '20' అని గుర్తుంచుకోవచ్చు. ఇలా అక్షరాలకు కోడ్‌లు పెట్టుకొని వాటి

స్థాన విలువలు గుర్తుంచుకోవాలి.

Z నుంచి A వరకు తిరోగమన స్థాన విలువలు

A నుంచి Z వరకు స్థాన విలువలు తెలిస్తే చాలు. దీని ఆధారంగా Z నుంచి A వరకు తిరోగమన స్థాన విలువలు తెలుసుకోవచ్చు.

మనకు కావల్సిన అక్షరం తిరోగమన స్థాన విలువ కావాలంటే, ఆ అక్షరం స్థాన విలువను '27' నుంచి తీసివేయాలి.

ఉదాహరణ:

R తిరోగమన స్థాన విలువ = 27 – 18 = 9

Q తిరోగమన స్థాన విలువ = 27 – 17 = 10

P తిరోగమన స్థాన విలువ = 27 – 16 = 9

వీటితో పాటు A నుంచి Z వరకు తిరోగమన స్థాన అక్షరాలు తెలిసి ఉండాలి.

A నుంచి Z వరకు తిరోగమన స్థాన అక్షరాలు (రివర్స్ పొజిషన్ లెటర్స్)

A నుంచి Z వరకు తిరోగమన స్థాన అక్షరాలు తెలుసుకోవాలి. అంటే A తిరోగమన స్థాన అక్షరం Z, Bకి Y, Cకి X, ... Zకి A అవుతుంది. వీటిని కింది పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

ABCDEFGHI

ZYXWVUTSR

JKLM

QPON

పై పట్టిక ద్వారా A తిరోగమన స్థాన అక్షరం Z, అని Zకి A అని తెలుస్తుంది.

దీన్ని ఇంకా సులభంగా తెలుసుకోవాలంటే ముందుగా మనకు కావల్సిన అక్షరం రివర్స్ పొజిషన్ నంబర్ తెలుసుకొని, ఆ స్థాన విలువ గల అక్షరం తెలుసుకోవాలి. అదే రివర్స్ పొజిషన్ లెటర్ అవుతుంది.

ఉదాహరణ:

K తిరోగమన స్థాన విలువ తెలుసుకోవాలి. 27–11 = 16

16వ అక్షరం 'P' అవుతుంది.

అంటే K తిరోగమన స్థాన అక్షరం 'P' అదే విధంగా P తిరోగమన స్థాన అక్షరం K అవుతుంది.

ఉదాహరణలు :

1. PQR : VWX : : ABC : _____

ఎ) EFG బి) FGH

సి) GHI డి) HIJ

సమాధానం : (సి)

మొదటి గ్రూప్‌లోని, మొదటి అక్షరాల సమూహం 'PQR'లోని ప్రతి అక్షరం '6' స్థానాలు ముందుకు జరగడం వల్ల తర్వాత అక్షరాల సమూహం వచ్చింది.

P స్థాన విలువ 16 ; 16 + 6 = 22 = V

Q స్థాన విలువ 17 ; 17 + 6 = 23 = W

R స్థాన విలువ 18 ; 18 + 6 = 24 = X

అదే విధంగా 'ABC'లోని ప్రతి అక్షరం '6' స్థానాలు ముందుకు జరగాలి.

A స్థాన విలువ 1 ; 1 + 6 = 7 = G

B స్థాన విలువ 2 ; 2 + 6 = 8
= H

C స్థాన విలువ 3 ; 3 + 6 = 9 = I

కాబట్టి సమాధానం GHI

2. MNOU : PQPP : : RSEE : _____

(గ్రూప్-1 1987-88)

ఎ) HUTTబి) UVFF

సి) FIJJ డి) KMGG

సమాధానం : (బి)

మొదటి జతలోని మొదటి పదం MNOUలో మొదటి రెండు అక్షరాలు MNలు మూడు స్థానాలు ముందుకు, చివరి రెండు స్థానాలు ఒక్కో స్థానం ముందుకు జరిగాయి.

అదే విధంగా RSEEతో పై విధంగా సంబం ధం ఉన్న అక్షరాల సమూహాన్ని పరిశీలిస్తే

R స్థాన విలువ 18 ; 18 + 3 = 21 = U

S స్థాన విలువ 19 ; 19 + 3 = 22 V

E స్థాన విలువ 5 ;
5 + 1 = 6 = F

∴ సమాధానం UVFF

3. AEBB : BFCC : : RVDD : ___

(గ్రూప్-1 1987-88)

ఎ) HJCC బి) KMPF

సి) SWEE డి) LMGG

సమాధానం : (సి)

మొదటి అక్షరాల సమూహంలో గల నాలుగు అక్షరాలను ఆ తర్వాత వచ్చే అక్షరాలతో సూచించారు. అదే విధంగా RVDDని ఆ తర్వాత వచ్చే అక్షరాలైన SWEEతో సూచిం చాలి.

4. FGAA : HIBB : : _____ : TUOO (గ్రూప్-1 1987-88)

ఎ) GHEE బి) RSNN

సి) TULL డి) MNHH

సమాధానం : (బి)

పై పదాల్లో మొదటి రెండు అక్షరాలు రెండు స్థానాలు ముందుకు, చివరి రెండు అక్షరాలు ఒక స్థానం ముందుకు జరిగాయి. ఆ విధంగా పరిశీలిస్తే RSNN సమాధానం అవుతుంది.

5. A : ____ : : N : V

(గ్రూప్-1 1983-84)

ఎ) F బి) G సి) H డి) I

సమాధానం : (డి)

'N' తర్వాత 8వ అక్షరం 'V' అదే విధంగా

'A' తర్వాత 8వ అక్షరం I అవుతుంది.

6. TR : _____ : : LJ : _____

(గ్రూప్-1 1983-84)

ఎ) PN, HF బి) GH, KM

సి) QP, IG డి) UW, MN

సమాధానం : (ఎ)

TRలో ప్రతి అక్షరం '4' స్థానాలు వెనుకకు జరిగితే PN వస్తుంది. అదే విధంగా

LJలో ప్రతి అక్షరం '4' స్థానాలు వెనుకకు జరిగితే HF వస్తుంది.

7. _____ : A : : 22 : _____

(గ్రూప్-1 1983-84)

ఎ) 1, BB బి) I, XX

సి) K, 3 డి) B, BB

సమాధానం : (ఎ)

అక్షరాల స్థాన విలువల ప్రకారం గమనిం చొచ్చు.

8. _____ is to 'E' as 13 is to _____ as _____ is not to 'V'.

(గ్రూప్-1 1983-84)

ఎ) A, 9, 19 బి) 5, M, 20

సి) O, 10, 20 డి) 4, L, 22

సమాధానం : (బి)

మొదట స్థాన విలువ తర్వాత అక్షరం వచ్చింది.

E స్థాన విలువ 5,

M స్థాన విలువ 13. కాని

V స్థాన విలువ 20 కాదు

9. Dda : aDD : : Rrb : _____

(సివిల్స్ 1998)

ఎ) BBr బి) bRR

సి) RRR డి) DDA

సమాధానం : (బి)

మొదట ఇచ్చిన మూడు అక్షరాలను రివర్స్ ఆర్డర్‌లో రాస్తూ, మధ్యలో గల చిన్న అక్షరాన్ని పెద్ద అక్షరంగా రాశారు.

10. ACEG : DFHJ : : QSUW : _____

(ఎంబీఏ 1998)

ఎ) KMNP బి) MNPR

సి) TQST డి) TVXZ

సమాధానం : (డి)

మొదట ఇచ్చిన అక్షరాల సమూహంలో ప్రతి అక్షరం 3 స్థానాలు ముందుకు జరిగాయి. QSUWలో కూడా ప్రతి అక్షరాన్ని 3 స్థానాలు ముందుకు జరిపితే 'TVXZ' వస్తుంది.